క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్

క్రీడలతో మానసికోల్లాసం

- సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్

హుజూర్‌నగర్, ఆగస్టు 12 : క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రామస్వామి గుట్ట వద్ద నిర్వహించిన క్రీడా పోటీలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సామల రామిరెడ్డి, జక్కుల వీరయ్యతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దృఢత్వం సాధ్యమన్నారు. ఒత్తిడిని తట్టుకునేందుకు ప్రతీరోజు క్రీడలకు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ గేమ్ సెక్రటరీ వెంకటేశ్ నాయక్ ఆధ్వర్యంలో క్రికెట్, చెస్, క్యారమ్స్, షటిల్ తదితర పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


బోనాలను ఎత్తుకొని వస్తున్న మహిళలు

రాఘవాపురంలో బోనాల పండుగ

మోతె, ఆగస్టు 12: మండలంలోని రాఘవాపురం, ఎక్స్ రోడ్డు గ్రామాల్లో బోనాల పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి ముత్యాలమ్మకు సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు, మాజీ సర్పంచ్ గంగులు, రవిచంద్ర, శ్రీశైలం, సోమయ్య, మహిళలు పాల్గొన్నారు.

అడివెంలలో పంట వివరాలు నమోదు

పంట నమోదు వివరాలను సేకరిస్తున్న ఏఈఓ సత్యం

అర్వపల్లి, ఆగస్టు 12 : మండల పరిధిలోని అడివెంల గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం పంట వివరాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వే నెంబర్ల ప్రకారం రైతుల వివరాలు, సాగు చేసిన పంట విస్తీర్ణం తదితర వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఈఓ నేరెళ్ల సత్యం, పీఏసీఎస్ సీఈఓ రామస్వామి, రైతులు బంటు యాదగిరి, పిట్టల సైదులు, అంజయ్య ఉన్నారు.

రాజీవ్ గాంధీ ఆశయాలను సాధిస్తాం : ఆర్డీఆర్

రాజీవ్ జ్యోతిని అందుకుంటున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

బొడ్రాయిబజార్, ఆగస్టు 12 : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయాలు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య గావించబడిన స్థలం శ్రీపెరంబుదూర్ నుంచి ప్రారంభమైన జ్యోతి యాత్ర సోమవారం సూర్యాపేటకు చేరుకోగా పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద స్వాగతం పలికి జ్యోతిని ప్రదర్శిస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడారు. రాజీవ్ యాత్రలో పాల్గొంటున్న చెన్నై కార్పొరేటర్ శామ్యూల్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులను వివరాలు తెలుసుకొని రాజీవ్ జ్యోతిని స్వీకరించారు. కార్యక్రమంలో కాగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పట్టణాధ్యక్షుడు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, బైరు శైలేందర్, అబ్దుల్ రహీం, వీరన్ననాయక్, కందాల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, గండూరి రమేశ్, కుంభం రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.

తీజ్‌పండుగను అధికారికంగా నిర్వహించాలి : బాలునాయక్

సూర్యానాయక్ తండాలో తీజ్‌వేడుకల్లో పాల్గొన్న బాలునాయక్, వీరన్న నాయక్

చివ్వెంల, ఆగస్టు 12 : లంబాడీలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకునే తీజ్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ బాలునాయక్, మాజీ ఎంపీపీ ధరావత్ వీరన్న నాయక్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సూర్యానాయక్ తండాలో సోమవారం తీజ్ పండుగ వేడుకలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో లాలూనాయక్, కురువనాయక్, సైదానాయక్, భద్రునాయక్, సుధాకర్ నాయక్, వీరన్న నాయక్, రామోజీ నాయక్, దేవోజీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
PLOT FOR SALE
★మహేశ్వరంలో ప్లాట్లు..., నేడు తక్కువ ధరలో..., రేపు కోట్లలో... మరో న్యూయార్క్, ఫోర్త్ సిటీ, 100-250-300 గజాల ప్లాట్లు. Cont: 8008091512.
NT-332620
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | హుజూర్‌నగర్ : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638

ప్రజావాణికి జిల్లా అధికారులు హాజరు కావాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్

సూర్యాపేట, ఆగస్టు 12 : ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని అన్ని శాఖల సిబ్బంది వివరాలు బయోమెట్రిక్ హాజరులో నమోదు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనకు వెళ్తే మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రజావాణిలో వచ్చే మండల స్థాయి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించడం కోసం తాసీల్దార్లు, ఎంపీడీఓలతో టీమ్ ఏర్పాటు చేసి శిక్షణ తరగతులు ఇస్తామన్నారు. తాసీల్దార్లు ప్రభుత్వ భూముల వివరాలను తెలియచేయాలని, మండల స్థాయి ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. శాఖలవారీగా కోర్టు కేసుల వివరాలను తెలయపర్చి పరిష్కారం దిశగా ప్రయత్నించాలన్నారు. అదే విధంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల ప్రారంభించాలన్నారు. దివ్యాంగులు బైరెడ్డి పార్వతమ్మ, ఐతగాని రామనుజమ్మ చేతికర్రల కోసం దరఖాస్తు చేసుకోగా వెంటనే తెప్పించి అందించారు. ప్రజావాణిలో 89 దరఖాస్తులు వచ్చినట్లే పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జడ్పీ సీఈఓ అప్పారావు, డీపీఓ యాదగిరి, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ నరసింహారావు, శంకర్ పాల్గొన్నారు.

కొడుకుపై తాసీల్దార్‌కు ఫిర్యాదు

నేరేడుచర్ల : పుట్టింటి ద్వారా వచ్చిన భూమిని సేద్యం చేయకుండా సొంత కొడుకే అడ్డుకుంటున్నాడని గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామానికి చెందిన నెమ్మాని భారతమ్మ, భర్త బ్రహ్మయ్యతో కలిసి సోమవారం నేరేడుచర్ల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో తాసీల్దార్ సురగి సైదులుకు ఫిర్యాదు చేశారు. నేరేడుచర్ల మండలంలోని దాచారం గ్రామంలో భారతమ్మకు గతంలో 20 గుంటల భూమిని ఆమె తల్లిదండ్రులు ఇచ్చారు. ఆ భూమిలో సేద్యం చేసుకుందామని వెళ్తే కొడుకు నెమ్మాని వెంకటేశ్వర్లు తమపై దాడికి పాల్పడుతున్నాడని, అదే విధంగా గరిడేపల్లి మండలం లింగాల శివారులో కూడా తమ పేరు మీద ఉన్న అరెకరం భూమిని కూడా పట్టా చేయాలని వేధిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. తన కుమారుడికి ఇప్పటికే 23 గుంటల భూమి పట్టా చేశామని ఉన్నదంతా ఆయనకే ఇస్తే తాము ఎలా బతకాలని, తమకు న్యాయం చేయాలని తాసీల్దార్‌ను వేడుకుంటూ వినతి పత్రం అందించారు.

నేరేడుచర్ల : తాసీల్దార్ సైదులుకు వినతి ప్రతం అందిస్తున్న భారతమ్మ దంపతులు

వ్యవసాయ కార్మికులకు రూ.12వేల ఆర్థికసాయం అందించాలి : రాజు

బొడ్రాయిబజార్ : కాంగ్రెస్ హామీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెమిడాల రాజు, దూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యుడు బూర వెంకటేశ్వర్లు, మీసాల శ్రీను, రడపగ మహేశ్, ఎడ్ల సైదులు, సత్యవతి, వెంకటమ్మ, ఆర్.సత్య పాల్గొన్నారు.

సాగర్ కాల్వలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

వెంకట్ (ఫైల్

నేరేడుచర్ల,(గరిడేపల్లి)/చిలుకూరు, ఆగస్టు 12 : బంధువుల ఇంట్లో శుభకార్యానికి వచ్చి సాగర్ కాల్వలో గల్లంతైన లక్ష్మల్ల వెంకట్(21) మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ ఈట సైదులు సోమవారం తెలిపారు. ఈనెల 11 న గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలోని సాగర్ ఎడమ ప్రధాన కాల్వలో కాలు జారి పడి కొట్టుకుపోయిన వెంకట్ కోసం గజ ఈతగాళ్లతో వెతుకులాట ప్రారంభించగా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం పోలేనిగూడెం గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న ఎడమ కాల్వలో మృతదేహం కనిపించినట్లు పేర్కొన్నారు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా దవాఖానకు తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఎస్ఐ తెలిపారు.

బీసీ కులగణన చేపట్టాలి : శంకర్ యాదవ్

నూతనకల్, ఆగస్టు 12 : బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు కాస శంకర్‌యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. నేటి వరకు మాట్లాడడం లేదన్నారు. ఎన్నికలు వాయిదా వేస్తుండడంతో గ్రామల్లో అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. సమావేశంలో నాయకులు ఏడుకొండలు, రాఘవేంద్ర, రాజేశ్, లింగస్వామి, జానకిరాములు, హనుమంతు ఉన్నారు.

జానయ్య కుటుంబానికి ఆర్థికసాయం

నేరేడుచర్ల(గరిడేపల్లి) ఆగస్టు 12 : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన చిలక జానయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం ఆయన కుటుంబాన్ని కటకం జోగయ్య ఫౌండేషన్ చైర్మన్ వేణు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో చామకూరి సుధాకర్, మన్నెం వేణు, పోలంపల్లి సురేశ్, చిలక పిచ్చయ్య, లంకెపల్లి రమేశ్, నందిపాటి సైదులు, నందిపాటి నగరాజు, ఏపూరి వినోద్, నందిపాటి మహేశ్, సైదులు, కార్తీక్, గౌతమ్, సంజయ్ ఉన్నారు.

ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ గౌతం

తిరుమలగిరి (నాగారం), ఆగస్టు 12 : నాగారం మండల ప్రాథమిక పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో సోమవారం 61 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు స్పందన, గౌతం, గీత సతీశ్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

అపహరణకు గురైన ఫోన్ అందజేత

బాధితుడికి ఫోన్ అందిస్తున్న రూరల్ ఎస్ఐ బాలునాయక్

సూర్యాపేటరూరల్, ఆగస్టు 12 : రెండ్రోజుల క్రితం సూర్యాపేట మండలంలో అపహరణకు గురైన సెల్‌ఫోన్‌ను గుర్తించి సోమవారం ఫిర్యాదు దారుడు నాగునాయక్‌కు ఎస్ఐ బాలునాయక్ అందించారు. సిబ్బంది మహేశ్వర్, బాబు, రమేశ్, రవి, అస్గర్ ఉన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ, ఆగస్టు 12: రైలు కింద పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం భాగ్యగోపసముద్రం తండాకు చెందిన రమావత్ పాండ్యా(65) సోమవారం రైల్వే స్టేషన్ సమీపంలో మేకలు తోలుకెళ్లాడు. రైల్వే ట్రాక్‌పైకి మేకలు వెళ్లడంతో వాటిని పక్కకు తప్పించేందుకు ట్రాక్ పైకి వెళ్లాడు. పాండ్యాకు చెవుడు కూడా ఉండడంతో రైలు వస్తున్న విషయాన్ని గమనించకపోవడంతో రైలు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరి యా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం త రలించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

పొలంలో గుర్తు తెలియని యువ కుడి మృతదేహం

మాల్, ఆగస్టు 12 : చింతపల్లి మండలం ప్రశాంతిపురం తండాలోని పొలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది.ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతిపురం తండాలోని సాగర్-హైదరాబాద్ రోడ్డు పక్కన ఉన్న కేతావత్ చంద్రు వ్యవసాయ పొలంలో మృతి చెందిన యువకుడు సుమారు (30)ఏండ్ల లోపు ఉంటాయని పోలీసు లు తెలిపారు.. పొలం యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. యువకుడిని గుర్తు పట్టిన వారు సీఐ నాంపల్లి, ఎస్ఐ చింతపల్లి నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.8712670230, 8712670156.

ఉరేసుకొని పోచంపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్య

గుర్రంపోడ్, ఆగస్టు 12 : మండలంలోని పోచంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సోమవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన జాల ఎల్లమ్మ(40)ఇంట్లో ఎవ్వరూలేని సయమంలో ఉరేసుకొని ఆత్మహత్యాకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటహుటినా నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందింది.ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఎల్లమ్మ 2006-11 సంవత్సరం వరకు సర్పంచ్‌గా పనిచేశారు. ఆమెకు భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆత్మహత్యపై ఎలాంటి పిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

క్యాన్సర్‌పై అవగాహన

మిర్యాలగూడ, ఆగస్టు 12: పట్టణంలోని జ్యోతి ఆసుపత్రిలో సోమవారం ఇండియన్ సొసైటీ ఆఫ్ కాల్పోస్కోపి అండ్ క్లినికల్ పాథాలజి అనుబంధ నల్లగొండ గైనకాలజిస్టుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కాల్పోస్కోపి వర్క్‌షాప్‌లో మహిళలకు సంభవించే రొమ్ము, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐఎంఏ మిర్యాలగూడ అధ్యక్షురాలు డాక్టర్ జీవనజ్యోతి పాల్గొని మాట్లాడారు.

వ్యాధుల కాలం.. జర భద్రం

- విసజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం
- వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే అడ్డుకట్ట

నేరేడుచర్లలోని ఓ ఇంటి పరిసరాల్లో గాబులో నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్న వైద్య, మున్సిపల్ సిబ్బంది (ఫైల్)

నేరేడుచర్ల, ఆగస్టు 12 : వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటు వ్యాధులకు అడ్డుకట్టు వేయవచ్చని ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నిర్లక్ష్యం చేయకుండా ఈ పద్ధతులు పాటిస్తే వ్యాధుల బారి నుంచి తప్పించుకోవచ్చని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి..

వర్షాకాలం ప్రధానంగా తాగునీరు కలుషితమవుతుంది. పారిశుధ్యం లోపించినా అంటువ్యాధులు విజృంభిస్తాయి. ఇంటిపరిసరాల్లో నిలిచే మురుగు, వర్షపు నీటిలో వృద్ధి చెందే దోమలతో మలేరియా, పైలేరియా, చికెన్‌గున్యా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వివరిస్తూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ప్రతి నిత్యం 30 ఇండ్లకు తిరిగి వారికి సీజనల్ వ్యాధులపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

నిర్లక్ష్యం చేయొద్దు

సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు. వ్యాధులు, జ్వరాలు, వైరస్, బ్యాక్టీరియా, పరాన్న జీవుల వల్ల ఇవి వ్యాపిస్తాయి. వీటి అవగాహన కలిగి జాగ్రత్తలు తీసుకుంటే సులభంగా నివారించవచ్చు. ఏ ఆరోగ్య సమస్య తలెత్తినా వెంటనే వైద్యులను సంప్రదించాలి.
– నాగిణి, వైద్యాధికారి, నేరేడుచర్ల

నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్

మఠంపల్లి/హుజూర్‌నగర్ రూరల్/బొడ్రాయి బజార్/చింతలపాలెం, ఆగస్టు 12 : మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం, హుజూర్ నగర్ మండల పరిధిలోని ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి, సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ సహిత విశ్వనాథస్వామి, భక్తాంజనేయస్వామి, చింతలపాలెం మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆంజనేయ స్వామి, వెల్లటూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయాల్లో నూతనంగా ధర్మకర్తల మండలి ఏర్పాటునకు హైదరాబాద్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈఓ ఎం.పి లక్ష్మణారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 20రోజుల్లో హైదరాబాద్‌లో గానీ, నల్లగొండ ఏసీ కార్యాలయంలో గానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం ఆలయ ఈఓను సంప్రదించాలని సూచించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, ఆగస్టు 12 : స్థానిక స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శంభు లింగేశ్వరస్వామికి పంచామృత అభిషేకాలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం స్వామివారిని అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ పూలతో విశేషంగా అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువాలి

- ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలాకుమారి


విద్యార్థినిని సన్మానిస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నిర్మలాకుమారి

కోదాడటౌన్, ఆగస్టు 12 : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి విజయ తీరాలకు చేరాలని కేఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.నిర్మలాకుమారి అన్నారు. కళాశాలలో చదివి పీజీ సెట్‌లో బోటనీ సబ్జెక్టులో రెండో ర్యాంకు పొందిన పి.సౌమ్యను సోమవారం ఆమె అధ్యాపకులతో కలిసి అభినందించి మెమెంటో, శాలువాతో సత్కరించారు. అనంతరం నిర్మలాకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఏ.రాజు, చందా అప్పారావు, బి.సైదిరెడ్డి, శ్రీలత, సత్యవాణి, యాకూబ్, ఫ్రాన్సిస్, పి. సైదులు, ఎస్ఎం. రఫీ, టీ. రాజు, బి. రాంబాబు పాల్గొన్నారు.

17 నుంచి అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయం

నేరేడుచర్ల, ఆగస్టు 12 : పట్టణంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ పత్రిష్ఠా మహోత్సవ వేడుకలను ఈ నెల 17 నుంచి 19 వరకు వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. లింగాల గ్రామానికి చెందిన ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జొన్నాబట్ల కిషోర్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి : ఎంపీడీఓ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఇమామ్

నడిగూడెం, ఆగస్టు 12 : సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ఇమామ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బందికి సోమవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నివారణ చర్యల్లో భాగంగా సిబ్బందికి సహకరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, ఆరోగ్య అధికారులు విద్యాసాగర్, హరినాథ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నియామక పత్రం అందిస్తున్న పీఆర్టీయూ జిల్లా నాయకులు

నేరేడుచర్ల(గరిడేపల్లి) ఆగస్టు 12 : గరిడేపల్లి మండలం పీఆర్టీయూ సంఘం నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతిరెడ్డి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా ఎర్ర కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొంత సైదిరెడ్డి, కార్యదర్శి శంకర్రావు, అసోసియేటిస్ అధ్యక్షుడు మేకల సందీప్ కుమార్, మహళా ఉపాధ్యక్షురాలు ఎం.సువర్ణ, కార్యదర్శిగా శిరీష ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వీరికి నియామక ప్రతాలు అందించారు. నూతన కమిటీని పలువురు అభినందించారు.

ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా వీరన్న

నియామకపత్రం అందుకుంటున్న నల్లగొండ వీరన్న

బొడ్రాయిబజార్, ఆగస్టు 12 : ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఆత్మకూర్.ఎస్ మండలం తుమ్మల పెన్‌పహాడ్‌కు చెందిన నల్లగొండ వీరన్న నియామకమయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఆ సంఘం సమావేశంలో రాష్